







# తెలంగాణ క్యాపిటల్

మంగళవారం
22.10.2024




# రాజకీయాల్లోకి వద్దాం.. మార్పు తెద్దాం

- నేటి విద్యార్థులే రేపటి నాయకులు
- వారసత్వ రాజకీయాలు.. అభివృద్ధికి ఆటంకాలు
- యువత చేతుల్లోనే దేశ ప్రగతి
- స్వశక్తితో ఆలోచిద్దాం.. విజయాలు సాధిద్దాం
- స్వార్థాన్ని పక్కనబెడుదాం.. సమాజం కోసం పాటుపడుదాం
- ప్రలోభాలకు లొంగకుండా.. పట్టభద్రుడిని ఎన్నుకుందాం..

## యువతకు ఎన్‌టీఎస్ఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బుర్ర సంజయ్ కుమార్ పిలుపు

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

'లేవండి.. మేల్కొనండి.. గమ్యం చేరేవరకూ.. విశ్రమించకండి. దేశ ప్రగతి యువత చేతుల్లోనే ఉంది. ఇది ఎందరో మహనీయులు చెబుతున్న మాట. యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సమాజంలో గొప్పగా కీర్తి ప్రతిష్టలు తెచ్చుకోవాలని స్వశక్తితో మంచి ఆలోచనలతో అడుగులు వేస్తూ విజయాలు సొంతం చేసుకొని అటు కుటుంబానికి, ఇటు సమాజ అభివృద్ధికి పాటుపడాలని ఎన్‌టీఎస్ఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బుర్ర సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ లోని పద్మనగర్‌లోని ఇందిరాగార్డెన్ లో నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్.టీ.ఎస్.ఎఫ్) ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పట్టభద్రులు మరియు విద్యార్థి యువత తో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా తెలంగాణ చౌక్ నుంచి 250 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మనగర్‌లోని ఇందిరాగార్డెన్స్‌కు చేరుకుని.. అక్కడ విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి హాజరై ఈ సందర్భంగా బుర్ర సంజయ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయాల్లో పెద్ద పెద్ద హోదాల్లో ఉన్న వారంతా ఒకప్పటి విద్యార్థి నాయకులే అన్న విషయాన్ని గుర్తించాలని సంజయ్ సూచించారు. ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.. ఇలా ఇంకెందరో యువ నాయకులుగానే వచ్చి రాజకీయాల్లో ఇప్పుడు ఈ స్థాయికి చేరారని తెలిపారు. విద్యార్థులుగా ఉండి పోరాడి.. వారు దేశ రాజకీయాల వరకూ ఎదిగారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అందుకే.. నేటి విద్యార్థులే రేపటి రాజకీయ నాయకులు అన్న విషయాన్ని మరువద్దని పిలుపునిచ్చారు. వారసత్వ రాజకీయాలకూ స్వస్తి పలకాలంటే యువత తప్పనిసరిగా రాజకీయాల్లోకి రావాలని కోరారు. వారసత్వ రాజకీయాలతో ఆ కుటుంబాలే బాగుపడుతాయని.. దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం ఉండబోదని అన్నారు.

2 లో..




# రాజకీయాల్లోకి వద్దాం.. మార్పు తెద్దాం

దేశంలో పుట్టిన ప్రతిఒక్కరూ దేశభక్తితోపాటు మన సంస్కృతిని కాపాడేందుకు కట్టుబడి ఉండాలని, వివేకానందుని జీవిత చరిత్రను చదవడంతోపాటు ఆయన అడుగుజాడల్లో నడవాలని సంజయ్ కోరారు. మనలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను దేశం కోసం, సమాజం కోసం వినియోగించాలని పేర్కొన్నారు. మంచి మార్గంలో నడుస్తూ యువత సమాజ సేవ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 'అపారమైన విశ్వాసం.. అనంతమైన శక్తి.. ఇవే విజయ సాధనకు మార్గాలు. యువత తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు. గుట్టలను సైతం పిండి చేసే శక్తి సామర్థ్యాలు యువతవి' అంటూ యువతను మోటివేట్ చేశారు.

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

'లేవండి.. మేల్కోనండి.. గమ్యం చేరేవరకూ.. విశ్రమించకండి. దేశ ప్రగతి యువత చేతుల్లోనే ఉంది. ఇది ఎందరో మహనీయులు చెబుతున్న మాట. యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సమాజంలో గొప్పగా కీర్తి ప్రతిష్టలు తెచ్చుకోవాలని స్వశక్తితో మంచి ఆలోచనలతో అడుగులు వేస్తూ విజయాలు సొంతం చేసుకొని అటు కుటుంబానికి, ఇటు సమాజ అభివృద్ధికి పాటుపడాలని ఎన్టీఎస్ఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బుర్ర సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ లోని పద్మనగర్‌లోని ఇందిరాగార్డెన్ లో నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్.టీ.ఎస్.ఎఫ్) ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పట్టభద్రులు మరియు విద్యార్థి యువత తో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా తెలంగాణ చౌక్ నుంచి 250 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మనగర్‌లోని ఇందిరాగార్డెన్స్‌కు చేరుకుని.. అక్కడ విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి హాజరై ఈ సందర్భంగా బుర్ర సంజయ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయాల్లో పెద్ద పెద్ద హోదాల్లో ఉన్న వారంతా ఒకప్పటి విద్యార్థి నాయకులే అన్న విషయాన్ని గుర్తించాలని సంజయ్ సూచించారు. ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.. ఇలా ఇంకెందరో యువ నాయకులుగానే వచ్చి రాజకీయాల్లో ఇప్పుడు ఈ స్థాయికి చేరారని తెలిపారు. విద్యార్థులుగా ఉండి పోరాడి.. వారు దేశ రాజకీయాల వరకూ ఎదిగారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అందుకే.. నేటి విద్యార్థులే రేపటి రాజకీయ నాయకులు అన్న విషయాన్ని మరువద్దని పిలుపునిచ్చారు. వారసత్వ రాజకీయాలకూ స్వస్తి పలకాలంటే యువత తప్పనిసరిగా రాజకీయాల్లోకి రావాలని కోరారు. వారసత్వ రాజకీయాలతో ఆ కుటుంబాలే బాగుపడుతాయని.. దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం ఉండబోదని అన్నారు.

## యువతతోనే మార్పు సాధ్యం

'ఇనుప కండరాలు.. ఉక్కు నరాలు.. విజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం.. ఇదే మీకు ఆదర్శం. యువత స్వార్థాన్ని పక్కనబెట్టి సమాజ అభివృద్ధికి, దేశానికి ఆదర్శంగా ముందుకు సాగాలి' అని సంజయ్ పేర్కొన్నారు. రా.. యువత.. రాజకీయాల్లోకి.. మార్చు దేశ ప్రగతిని అంటూ పిలుపునిచ్చారు. యువత కచ్చితంగా రాజకీయాల్లోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని, సమాజంలోని మేధావులు చెబుతున్న అభిప్రాయమూ ఇదేనని అన్నారు. 'యువత రాజకీయాల్లోకి వస్తేనే సమాజంలో మార్పు సాధ్యం. యువశక్తి, ఉత్సాహం, తాజా దృక్పథాలు, అనివార్యమైన ఆస్తులు దేశాన్ని ఆవిష్కరణ పురోగతి దిశగా కొత్త శకంలోకి నడిపించడానికి ఉపయోగించబడతాయి' అని అన్నారు. యువత శక్తులను ఉత్పాదక పద్ధతిలో సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సామాజిక ఉద్యమాలు, సమానత్వం, హక్కుల కోసం పోరాటంలో ముందుండాలని సంజయ్ పిలుపునిచ్చారు. 'లక్ష్య సాధన దిశగా యువత పయనిస్తేనే దేశ భవిష్యత్తు సాధ్యమని అపారమైన విశ్వాసం, అనంతమైన శక్తి యువతకు విజయ సాధనకు మార్గాలు. యువతకు ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి వివేకానందుడు. ఆయన ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి. భారత సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటిన వ్యక్తిగా వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి' అని సూచించారు.

'మరికొద్ది నెలల్లోనే పట్టభద్రుల ఎన్నికలు రాబోతున్నాయి. మనం చదువుకున్న వాళ్లం. అందరం చేసిన పొరపాటు మనం చేయకూడదు. సాధారణ ఎన్నికల వేళ ఓట్లను అమ్ముకోవడం ఆనవాయితీ. కానీ.. దేశ భవిష్యత్తును తీర్చబోయే యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దు. మనసా.. వాచా.. ఖర్మనా.. ఓటు హక్కును వినియోగించుకుందాం. ఓటరు నమోదు చేసుకుందాం.. ఓటు వేద్దాం..' అని పట్టభద్రుల ఎన్నికలను ఉద్దేశించిన సంజయ్ పేర్కొన్నారు. స్వేచ్ఛగా ఓటు వేద్దాం.. నచ్చిన నాయకుడిని ఎన్నుకుందాం అంటూ పిలుపునిచ్చారు. భవిష్యత్‌కు గ్యారంటీ చూపే నాయకుడే తమకు కావాలని, విద్యావేత్తలకు పట్టం కడుదామని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ రాష్ట కార్యనిర్వాహక కార్యదర్శి దారం సతీష్ రెడ్డి, నాయకులు సాయి పటేల్, రాకేష్, సంతోష్, మహేశ్వర్ సాత్విక్ , దినేష్ తదితరులు పాల్గొన్నారు

'దేశంలో మార్పు సాధించాలన్నా.. రాజకీయాల్లో మార్పు రావాలన్నా.. అది యువతకే సాధ్యం. యువశక్తి తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు' అని గుర్తుంచుకోవాలని సంజయ్ అభిప్రాయపడ్డారు. 'సీవీ రామన్ రామన్ ప్రభావం ఆవిష్కరించారు. ఏపీజే అబ్దుల్ కలాం అంతరిక్ష ప్రయోగాలు మరియు రక్షణ క్షిపణులకు కేరాఫ్ అడ్రస్. విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష ఉపగ్రహాలు, రాకెట్లు తయారు చేశారు. రాజ్ రెడ్డి ఎ ఐ , సాంకేతికత నిపుణుడు. శ్రీనివాస్ రామానుజన్ గణితంలో వివిధ పద్ధతులు, శ్రేణులను ఆవిష్కరించారు. వీరంతా మనకు స్ఫూర్తి' అని అన్నారు.





